Happy Work Anniversary. 1st Year

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 348 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 18 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 348 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 18 December 2025 PAGES : 8 PRICE : 3/-


## హైదరాబాద్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ప్రత్యేక విమానంలో హకీంపేటకు చేరుకున్న రాష్ట్రపతి
స్వాగతం పలికిన గవర్నర్, మంత్రులు
ఈ నెల 22 వరకు హైదరాబాద్‌లో ఉండనున్న రాష్ట్రపతి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 17)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాలం విడిది కోసం హైదరాబాద్ చేరుకున్నారు. ఆమె ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌లోని హకీంపేట ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి చేరుకున్నారు. రాష్ట్రపతికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క స్వాగతం పలికారు. ఆమె డిసెంబర్ 22 వరకు హైదరాబాద్‌లో ఉంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పలుచోట్ల ట్రాఫిక్ నిబంధనలు వర్తిస్తాయి. రేపు రాష్ట్రపతి నిలయంలోనే ఆమె విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో పాల్గొంటారు. 21న రాష్ట్రపతి నిలయంలో నిర్వహించే పౌరుల భేటీ, ఎట్ హోమ్‌లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.

## పులివెందులలో జగన్‌కు ఎదురుదెబ్బ.. టీడీపీలో చేరిన అనుచరుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 17)



సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీకి వలసల బెడద కొనసాగుతోంది. తాజాగా ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అనుచరుడు, వైసీపీ నేత చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే) తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లిలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. వందలాది మంది వైసీపీ కార్యకర్తలతో కలిసి చంద్రశేఖర్ రెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముందు వేంపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డితో పాటు పలువురు స్థానిక టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు జరుగుతున్నప్పటికీ, జగన్ రాజకీయ కంచుకోట అయిన పులివెందులలోనే కీలక నేతలు పార్టీ వీడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పరిణామం స్థానికంగా వైసీపీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తోంది.

# జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు

‘స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్’ మన విధానం
నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు
విమర్శలకు బెదిరేదీ లేదు... పీపీపీతోనే మెరుగైన వైద్య సేవలు
5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు




(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిసెంబర్ 17)

జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లుగా పనిచేయాలని, ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్రగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకునేలా... ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ -మిగతా 2లో



## జగన్ హయాంలో 104, 108 పీపీపీ విధానం కాదా?



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 17)

వైద్య కళాశాలలపై వైకాపా రాద్ధాంతం: మంత్రి సత్యకుమార్

పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్వహణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల పేరుతో వైకాపా అధ్యక్షుడు జగన్, ఆ పార్టీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు. వారికి ప్రైవేటీకరణ, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) మధ్య తేడా తెలియదని విమర్శించారు. ఈ అంశంపై కోర్టును ఆశ్రయిస్తామని జగన్ చెబుతున్నారని, ఆయన ఆ మాటపై నిలబడాలని సూచించారు. -మిగతా 2లో

## క్రీడా ఆణిముత్యాలను గౌరవించడంలో ఏపీ ఎప్పుడూ ముందుంటుంది

నారా భువనేశ్వరి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 17)

మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన క్రికెటర్ శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలవడంపై సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇవాళ మంత్రి నారా లోకేశ్ తెలుగు క్రికెటర్ శ్రీచరణికి రూ. 2.5 కోట్ల చెక్ అందించారు. దీనిపై నారా భువనేశ్వరి స్పందించారు. క్రీడల్లో రాణిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి, వారికి సరైన ప్రోత్సాహం అందించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఆమె ప్రశంసించారు.

ఈ సందర్భంగా ఆమె, “రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచే క్రీడాకారులను గౌరవించడంలో ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడూ ముందుంటుంది. శ్రీచరణికి ప్రభుత్వం అందిస్తున్న ఈ గుర్తింపు, మద్దతు హర్షణీయం. ఇలాంటి ప్రోత్సాహకాలు భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తినిస్తాయి” అని పేర్కొన్నారు. కష్టపడి రాణించే క్రీడాకారులకు ప్రభుత్వం అండగా నిలవడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని అభిప్రాయపడ్డారు. శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, గొప్ప విజయాలు సాధించాలని నారా భువనేశ్వరి ఆకాంక్షించారు.

# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- కూటమి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్
- గిరిజన గ్రామాలకు రహదారి కల్పించే ‘అడవి తల్లి బాట’కు అధిక ప్రాధాన్యం
- ‘పల్లె పండుగ 1.0’ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
- పంచాయతీరాజ్ సిబ్బంది శిక్షణలో దేశంలోనే ఏపీకి ప్రథమ స్థానం
- ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు ఆర్థిక చేయూత

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 17)

కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, “గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన ‘పల్లె పండుగ 1.0’ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు -మిగతా 2లో

## చంద్రబాబు హయాంలోనే ఉపాధ్యాయ, పోలీసు నియామకాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 17)

చంద్రబాబు తొలిసారి సీఎం అయినప్పటి నుంచి.. 2014-19 తెదేపా ప్రభుత్వం వరకు.. 23 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశారని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడల్లా డీఎస్సీ వేసినట్లే, పోలీసు నియామకాలూ చేపడుతూ వచ్చారన్నారు. మంగళగిరిలో నిర్వహించిన పోలీసు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో -మిగతా 2లో

## పోలవరంలో 9,900 ఎకరాల్లో టూరిజం హబ్

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



పోలవరం టూరిజం హబ్‌పై ప్రతినిధులతో చర్చిస్తున్న రామానాయుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 17)

‘పోలవరం ప్రాజెక్టులో లైడార్ సర్వే చేసి గుర్తించిన 9,900 ఎకరాల ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మారుస్తున్నాం. ఇందుకు సంబంధించి లే అవుట్ ప్లాన్ డిజైన్ చేస్తున్నాం’ అని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. -మిగతా 2లో

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ భాజపా నేతల భేటీ

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 17)



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ భాజపా నేతలు భేటీ అయ్యారు. కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయన్ను కలిశారు. సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఏపీలో ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అటల్ సందేశ్ యాత్ర వివరాలను నేతలు.. అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు. యాత్రలో తెదేపా, జనసేన నేతలు పాల్గొంటున్న విషయాన్ని తెలపగా.. మంచి పరిణామం అని ఆయన కితాబిచ్చినట్లు నేతలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వివరాలను భాజపా నేతలు అమిత్‌షాకు అందజేశారు.

# జగన్ హయాంలో 104, 108 పీపీపీ విధానం కాదా?

సచివాలయంలో మంగళవారం మంత్రి మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో 104, 108 వ్యవస్థలతో పాటు క్యాథ్‌ల్యాబ్స్, డయాగ్నొస్టిక్ పరికరాల్ని ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్వహించడం లేదా.. జగన్ హయాంలో పోర్టుల్ని పీపీపీ విధానంలో ఇవ్వలేదా' అని ప్రశ్నించారు. 'సెజ్‌లు, ల్యాండ్ టైటిలింగ్ చట్టం, ఫ్రీహోల్డ్ పేరుతో లక్షల ఎకరాల్ని లాక్కున్న వాళ్లు పీపీపీ విధానం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. కోటి సంతకాల కోసం ఎడమ, కుడి చేతులతో సంతకాలు చేయలేక తమ కార్యకర్తలు అల్లాడుతున్నారని వైకాపా నేతలే చెబుతున్నారు' అని మండిపడ్డారు. 'పీపీపీ విధానంలో ప్రభుత్వమే భూమి కేటాయిస్తుంది. యాజమాన్య హక్కులు ప్రభుత్వం వద్ద ఉంటాయి. భూమి తాకట్టు పెట్టి రుణాలు పొందే వీలుండదు. వైద్య విద్యార్థులకు సీట్లు పెరుగుతాయి. నిర్వహణ మాత్రమే ప్రైవేటు సంస్థలు చేస్తాయి' అని స్పష్టం చేశారు. 'సొంత జిల్లాలో చెన్నూరు చక్కెర కర్మాగారాన్ని మూత వేయించారు. సిమెంటు పరిశ్రమనూ మూసేయించి, వాటి పునాదులపై సొంత సిమెంటు పరిశ్రమ పెట్టుకున్నారు' అని దుయ్యబట్టారు.

### ప్రతి ఒక్కరికీ ఆరోగ్య హక్కు

'రైట్ టు హెల్త్' చట్టం తెచ్చే దిశగా సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. సచివాలయంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖపై సీఎం సమీక్ష తర్వాత.. సత్యకుమార్ విలేకరులతో మాట్లాడారు. సంజీవని పైలట్ ప్రాజెక్ట్ కింద కుప్పంలో 90 వేల మందికి మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి ఏ ఆరోగ్య సమస్యలున్నాయో మ్యాపింగ్ చేస్తున్నామని చెప్పారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి ఎప్పటి నుంచో ఉందని.. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 12 వేల పరీక్షలు చేయగా 1,600 పాజిటివ్‌గా నమోదయ్యాయని వివరించారు. మానసిక ఆరోగ్యం, డిజిటల్ ఇన్నోవేషన్, ఏఐ టూల్స్ ఉపయోగించుకుని నాణ్యమైన వైద్య సేవలందించే విషయమై సీఎం వద్ద చర్చించామని తెలిపారు.

# చంద్రబాబు హయాంలోనే ఉపాధ్యాయ, పోలీసు నియామకాలు

ఆమె మాట్లాడారు. ఇప్పటి కానిస్టేబుల్ నియామక పత్రాల పంపిణీ చరిత్రాత్మక ఘట్టమని హోం మంత్రి వ్యాఖ్యానించారు. 2021లో వైకాపా సర్కారు హయాంలో నోటిఫికేషన్ జారీ అయినప్పటికీ.. కోర్టుల్లో అడ్డంకులు ఎదురయ్యాయని ఎంపిక ప్రక్రియను ఆ ప్రభుత్వం ఆపేసిందని గుర్తుచేశారు. 6,600 పోస్టులకు 5 లక్షల మందికిపైగా అభ్యర్థులు దరఖాస్తు చేశారని, అంతమంది ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం న్యాయపరమైన చిక్కులను అధిగమించిందని తెలిపారు. కోర్టుల్లో రెండు వేలకు పైగా పిటిషన్లు వేయగా, వాటిన్నింటినీ ఎదుర్కొని ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా ఏ చిన్న సిఫార్సు, అవినీతికి ఆస్కారం లేకుండా చేపట్టామని వెల్లడించారు. ఫిజికల్ టెస్టులకు కూడా అధికారులను మాన్యువల్ పర్యవేక్షకులుగా వినియోగించలేదని, సాంకేతిక పర్యవేక్షణలోనే చేశామన్నారు. కానిస్టేబుల్ నియామకాల విషయంలో మంత్రి లోకేశ్ చొరవ తీసుకుని ముందుకు నడిపించారని వివరించారు.

# పోలవరంలో 9,900 ఎకరాల్లో టూరిజం హబ్

పోలవరం స్పిల్ వే బ్యూటిఫికేషన్‌కు సంబంధించి ఆర్కిటెక్ట్, మేఘా ఏజెన్సీ ప్రతినిధులతో సచివాలయంలో ఆయన సమావేశమయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. "తెలుగుదనంతో పాటు రాష్ట్ర ఔన్నత్యం చాటేలా పోలవరం స్పిల్ వే ఉండాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పోలవరం కుడి, ఎడమ గట్టులను కలుపుతూ వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. మధ్యలో ఉన్న కొండలను కూడా కలుపుతూ ఈ వంతెనల నిర్మాణం చేస్తాం. జాతీయ రహదారులు 365 బీబీ నుంచి 516 ఈ ని అనుసంధానం చేస్తాం" అని చెప్పారు.

# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు. ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ. 4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో

## మొదటి పేజీ తరువాయి

చేయూతనిచ్చిందని వివరించారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు. పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

# జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు

ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో బుధవారం వివిధ అంశాలపై సీఎం జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని, నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడిగా సాగకుండా... అర్థవంతమైన సమీక్షలు, చర్చలు జరపాలన్నారు. ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరారు.

### ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 'ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్దతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం



లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి అని అన్నారు.

### పరిపాలనలో పవన్, లోకేష్ భేష్

ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలా చర్చించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని, మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నాం... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోటుపాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం అన్నారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే... అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ. 3.90 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని, మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని ప్రశంసించారు. గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యం అయిపోయిన కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ పునరుద్ధరించామని చెప్పారు.

### సూపర్ సిక్స్... సూపర్ సక్సెస్

'సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో ఒక్కో రైతుకు రూ. 14 వేలు ఇచ్చాం. దీపం-2.0, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేశాం. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నాం. అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీ4 ద్వారా పేదలకు చేయూత అందించటమే లక్ష్యం. ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలని ముఖ్యమంత్రి అన్నారు.

### వేగంగా అనుమతులు మన లక్ష్యం

విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ. 13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటివరకు రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని అన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూ కేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సీఎం సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చామని... పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అన్నిరంగాల్లోనూ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ అమలైతే జీఎస్డీపీలో 15 శాతం వృద్ధి సాధ్యమేనని సీఎం స్పష్టం చేశారు. నీటి భద్రత, ఉద్యోగాల కల్పన, అగ్రిటెక్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఈ వృద్ధిని సులభంగా సాధించవచ్చన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుస్థిరమైన పాలన అందిస్తున్నారని, ఇప్పుడు ప్రపంచం అంతా భారత్ గురించి ఆలోచన చేయకుండా ముందుకు వెళ్లటం లేదని సీఎం తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీకి వెన్నుముక ఐటీ రంగమని, ఇందుకు అవసరమైన ఐటీ నిపుణులకు రాష్ట్రంలో లోటు లేదన్నారు.

### పీపీపీలో నిర్మిస్తే ప్రైవేట్ పరం కాదు

జిల్లాల కలెక్టర్ల సమావేశంలో పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని, అయితే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని చెప్పారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని స్పష్టం చేశారు. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లోనే అందుతున్నాయని, సీట్లు కూడా పెరిగినట్టు వివరించారు.

రూ. 500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని, అవే డబ్బులతో రెండు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు. రుషికొండ ప్యాలెస్ నిర్వహణ ఇప్పుడు ప్రభుత్వానికి భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోందని అన్నారు. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారని... అలాగని అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా అని సీఎం ప్రశ్నించారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని, వాస్తవాలన్నీ ప్రజలకు తెలియ చేయాలన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు చాలా ఉన్నాయని, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేవారని సీఎం అన్నారు. 13, 14 శాతం మేర అత్యధిక వడ్డీలతో అప్పులు తెచ్చి సమస్యలు సృష్టించారని, అనాలోచిత విధానాలతో అనవసరపు ఖర్చు పెరిగిందన్నారు. ఇప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులు రీ-షెడ్యూలు చేస్తున్నామని సీఎం అన్నారు. చివరికి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో మరమ్మతులు చేసి, కొత్తగా రోడ్లు వేస్తున్నామని సీఎం వెల్లడించారు.

# ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)
ప్రభుత్వ సేవలపట్ల ప్రజల సంతృప్తి పెంచే విధంగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. బుధవారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగారాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజల సంతృప్తి శాతాన్ని పెంచేవిధంగా కలెక్టర్లు కృషి చేయాల నిఆయన చెప్పారు. కలెక్టర్లు జిల్లాలో వినూత్నమైన కార్యక్ర మాలఅమలు చేస్తు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన చెప్పారు. జిల్లాలో పరిశ్రమల స్థాపించి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కలెక్టర్లు పని చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం కలిగే విధంగా కలెక్టర్లు పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లాల్లో రెవెన్యూ,భూసమస్య లు, ప్రజలరక్షణ, జీరో ప్రావర్టీ, పెన్షన్లు, సమస్యలనుపరిష్క రించాలన్నారు. జిల్లా స్థాయిలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్క రిస్తే జి.డి.పి రేటు పెరుగుతుందని ఆయన కలెక్టర్లకు చెప్పారు. ప్రకాశం జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్ కుమార్, జిల్లా పంచాయితీ అధికారి వెంకటే శ్వరరావు, విద్యుత్‌శాఖ ఎస్‌సి వెంకటేశ్వర్లు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లారవాణాశాఖ అధికారి సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్స్ సత్ప్రవర్తన కలిగి ఉండాలి ఎస్ఐ షేక్ రజియా సుల్తాన్



(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, డిసెంబర్ 17)
నాగులుప్పలపాడు ఎస్ఐ షేక్ రజియా సుల్తాన్ మండల పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్‌లకు బుధవారం కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్ప్రవర్తన కలగి ఉండాలని, ఎలాంటి అవంచనీయ సంఘటనలకు పాల్పడకూడదన్నారు. మీ నడవడిక పైన నిఘా ఉంచామని, ఏదైనా శాంతి భద్రతలకు విఘతాం ఏర్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కౌన్సిలింగ్ ఇచ్చారు.

# పొలిటికల్ పార్టీ సమావేశం నిర్వహించిన ఓటర్ల నమోదు అధికారి వెంకట శివరామిరెడ్డి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 17)
ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా వారు ఇచ్చినటువంటి ఆదేశాలు ప్రకారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎలక్షన్ అధికారి యొక్క ఆదేశాలు ప్రకారం 2002 ఓటర్ల జాబితాలో నమోదు అయిన ఓటర్లను ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి ఓటర్లుతో అనుసంధానం ప్రక్రియ వేగవంతం చేయాలని బియల్‌ఓలతో అలాగే రాజకీయ పార్టీ ప్రతినిధులుతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు ఇచ్చారు. ప్రతి ఒక్క ఓటరు అనుసంధానం అయ్యేలా చూడాలని బిఎల్‌ఓలకు అదేశాలు జారీ చేశారు. మార్కాపురం తహసీల్దార్ కె చిరంజీవి, తర్లుపాడు తహసీల్దార్ కిషోర్, మార్కాపురం మున్సిపల్ కమీషనర్ డివిఎస్ నారాయణరావు, రాజకీయ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాయవరం గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 17)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వంటశాలను, తరగతి గదులను పరిశీలించారు. ఇటీవల రూ. 25 లక్షలు ఈ గురుకుల పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే ఈ డ్రైనేజీ కాలువ అభివృద్ధికి పాఠశాల మైదానం అభివృద్ధికి ఎస్టిమేట్లు తయారు చేసి మంజూరు తెస్తామని, దీని ద్వారా ఈ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని అన్నారు.



షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరుతూ జెసి, డిఆర్ కు వినతి


**పొదిలి సబ్‌రిజిస్ట్రార్‌ను కలిసి విన్నవించిన బాధితురాలు అచ్చుత సుజాత**
**అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన ఇన్‌ఛార్జి సబ్ రిజిస్ట్రార్ టి నరసింహారావుపై చర్యలు చేపట్టాలి**



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 17)

యర్రగొండపాలెం ఇలాకాకు సంబంధించిన ఓ ఆస్తిని పొదిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా లంచాలకు మరిగి రిజిస్ట్రేషన్ చేసిన తన ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్‌ను రద్దు పరచి, రిజిస్ట్రేషన్ చేసిన పొదిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ టి నరసింహారావు పై కఠిన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని యర్రగొండపాలెంకు చెందిన అచ్చుత సుజాత బుధవారం ఒంగోలులోని జిల్లా రిజిస్ట్రార్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణలను స్వయంగా కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా రిజిస్ట్రార్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పొదిలి సబ్‌రిజిస్ట్రార్ నీరజను కలిసి తమకు సంబంధించిన ఆస్తిని కోర్టు వివాదంలో ఉన్నప్పటికీ వాటన్నింటిని పరిశీలించకుండా ఇష్టారాజ్యంగా రిజిస్టర్ చేసిన సదరు డాక్యుమెంట్ నెం. 2987/2025 ను రద్దు చేసి అక్రమంగా 13.05.2025న రిజిస్టర్ చేసిన ఇన్‌ఛార్జి సబ్‌రిజిస్ట్రార్ టి నరసింహారావు పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

వివరాల్లోకి వెళితే యర్రగొండపాలెం గ్రామ ఇలాఖా సర్వే నెంబరు 54-1బి 1బి పైకి 26.66 చదరపు గజములలో నిర్మించిన ఆర్‌సిసి 2-39గా గల మహాడి మిద్దె (గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్) మా మామ అచ్చుత పెద్ద కోటిలింగయ్య అలియాస్ కోటిలింగయ్య స్వార్జితపు ఆస్థి. ఆయన మరణాంతరం ఆయన కుమారులైన అచ్చుత రామ కోటయ్య, నా భర్త ఆదినారాయణ లకు జాయింట్‌గా అనుభవిస్తూ ఉన్నారని తెలిపారు. కోటిలింగయ్య కుమార్తెలు నాగెళ్ళ సుబ్బులు, దోగిపర్తి లక్ష్మీకుమారి, నటుకుల సత్యనారాయణమ్మలు వివాహ సమయంలోనే వారికి సంబంధించిన వాటా డబ్బును తీసుకొని వారి భర్తలతో విడిగా చాలా రోజుల నుంచే జీవిస్తూ ఉన్నారు. వారిలో నటుకుల సత్యనారాయణమ్మ మరణించింది. అయితే యర్రగొండపాలెం గ్రామ ఇలాఖా సర్వే నెంబరు 89, 90లలో భూవివాదంలో 16-03-2021న నా భర్తను అతి దారుణంగా హత్యచేశారు. నా భర్త



మరణాంతరం నేను, నా పిల్లలు అచ్చుత గిరిచరణ్ తేజ, కోటి చరిత, నా బావ రామ కోటయ్యతో కుటుంబ ఆస్థులను సమానంగా అనుభవిస్తూ ఉన్నాము. అయితే అచ్చుత రామ కోటయ్య నా భాగాన్ని కూడా కాజేయాలనే దుర్బుద్ధితో నటుకుల సత్యనారాయణమ్మ, తన సోదరీమణులతో కలసి నా, నా పిల్లల పై, రామ కోటయ్యలపై అతనే అతని ఖర్చులతో భాగం కోరుతూ ఓ ఎస్ 658/2023 నెంబరున జూనియర్ సివిల్ జడ్జి, మార్కాపురం వారి కోర్టులో దావా వేసి ఉన్నారు. సదరు దావా నేటికీ పెండింగులో ఉన్నది. అయితే నా భర్త తను జీవించి ఉన్నప్పుడు సర్వే నెంబరు 89, 90 పై వనుకూరి వెంకట సుబ్బయ్య ఇతరుల పైన వేసిన దావాలో వారికి సంబంధంలేని నాకు చెందవలసిన సదరు భూమిని కాజేయాలని మార్కాపురం 6వ ఆనపు జిల్లాజడ్జి వారి కోర్టులో పెండింగులో ఉన్న ఓ ఎస్ 29/2022 నెంబర్ దావాలో పిటీషన్లు వేస్తూ నన్ను ఇబ్బందులకు గురిచేస్తూ ఉన్నారు. నా భర్త చనిపోయిన తర్వాత నేను ఒంటరిదాన్ని అయి పై వారందరితో పోరాడలేక పోయినప్పటికీ నా పిల్లల భవిష్యత్తు కోసం వారిని ఎదుర్కొంటున్నాను. అయితే ఈ మధ్య నాకు తెలియటలో మాకు సంబంధించిన నాకు భాగం కలిగిన డోర్ నెం.2-139 ఇంటికి సంబంధించిన (షాపు) నా ప్రమేయం లేకుండా మా భాగం కూడా కాజేయాలనే దురుద్దేశ్యంతో అచ్చుత రామకోటయ్య, నటుకుల వెంకట నారాయణ, నటుకుల శ్రీనివాసరావు, మద్ది వెంకట రమణ, నటుకుల వెంకటేష్, నాగెళ్ళ సుబ్బులు, దోగిపర్తి లక్ష్మికుమారిలు కలసి రామకోటయ్య కుమారుడు సాయి గురు శ్రీనాథ్ పేరు మీద 13.05.2025న పొదిలి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పై వారందరూ ఏకస్తులై ఎటువంటి ప్రతిఫలం లేకుండా ఆస్థి యర్రగొండపాలెంనకు చెందినదైనప్పటికీ పొదిలిలో దస్తావేజు నెంబరు 2987/2025న ఒక దొంగ దస్తావేజును సృష్టించియున్నారు. పై ఆస్థికి సంబంధించిన ఒరిజినల్, లింకు దస్తావేజు నా వద్దనే ఉన్నాయి. పై ఆస్థి (షాపు) జాయింటు కుటుంబ ఆస్థి అయి నాకు, నా పిల్లలకు భాగం ఉన్నప్పటికీ సదరు విషయం ఉదహరించకుండా దస్తావేజును ఆ రోజున విధులు నిర్వహిస్తున్న పొదిలి సబ్ రిజిస్టర్ టి నరసింహారావుతో కుమ్మక్కై దస్తావేజును సృష్టించి దాని ఆధారంగా నా పై, నా కుమారుని పై కోర్టు నందు దావా వేసి షాపును ఆక్రమించుకోవాలనే ప్రయత్నం తీవ్రంగా చేస్తున్నారు. కావున తప్పుడు సమాచారంతో దస్తావేజును సృష్టించిన రామకోటయ్య, వారి కుటుంబ సభ్యులు, ఇతరుల పైన క్రిమినల్ కేసు నమోదు చేసి, 13.05.2025 న తప్పుడు రిజిస్టర్ చేసిన పొదిలి సబ్ రిజిస్టార్ టి నరసింహారావు పై తగిన చర్యలు తీసుకొని వారు సృష్టించిన దస్తావేజు నెంబరు 2987/2025ను రద్దుచేస్తూ ఉత్తర్వులు అందించి తనకు న్యాయం చేయాలని ఆమె వేడుకున్నారు.

# పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు రూ.10 లక్షల విరాళం

**అమరావతిలో సీఎం చంద్రబాబును కలసి చెక్కు అందజేత**
**భావితరాలకు రాష్ట్ర చరిత్ర, మహనీయుల గురించి తెలిసేలా ఏర్పాట్లు**



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 17)

రాజధాని అమరావతిలో రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేయనున్న పొట్టి శ్రీరాములు స్మృతి వనానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు వ్యక్తిగతంగా రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. బుధవారం ఈ మేరకు అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి రూ.10 లక్షల చెక్కును అందించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 6.8 ఎకరాల స్థలాన్ని కేటాయించి, అమరజీవి 58 రోజులు దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమైన విషయమన్నారు. భావితరాలకు సూర్తినిచ్చేలా స్మృతి వనాన్ని తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో తనవంతుగా ఏదైనా చేయాలని విరాళం అందించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిరాహేనికి ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు ప్రజలగుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారన్న జీవీ ఆయన త్యాగం వల్లే తెలుగువారి ఉనికికి గుర్తింపు, గౌరవం, మర్యాదలు లభించాయన్నారు. ఆ మహనీయుని స్మృతిని కలకాలం నిలిపేలా, ఆయన ఆశయాలు తరతరాలకు అందించేలా అమరావతిలో స్మృతివనం ఏర్పాటు చారిత్రక అవసరంగా కూడా పేర్కొన్నారు. ప్రపంచపటంలో ఆంధ్రప్రదేశ్‌కు గుర్తింపునిచ్చేలా అమరావతి రూపుదిద్దుకుంటోందని, అదే క్రమంలో చారిత్రక, సాంస్కృతిక, వారసత్వ సంపదలకు ప్రతీకగా నగర నిర్మాణం

# పలు చోరీ కేసుల్లో ముద్దాయిలు అరెస్టు

**ఓ కేసులో రూ.20.20 లక్షలు,**
**మరో కేసులో రూ.10 లక్షలు రికవరీ**
**కేసు చేధనలో ప్రతిభ చూపిన పోలీసులకు అభినందనలు**
**మీడియా సమావేశంలో ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)




జిల్లాలో జరిగిన పలు చోరీ కేసుల్లో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసిన వారి వద్ద నుంచి ఓ కేసులో రూ.20.20 లక్షలు, మరో కేసులో రూ.10 లక్షల విలువగల బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఫిర్యాది గుండవరపు కిశోర్ కుమార్ తన అమ్మాయి వివాహాన్ని గత నెల 27వ తేదీన ఒంగోలులోని బృందావనం కళ్యాణ మండపం నిర్వహించారు. ఈ క్రమంలో రాత్రి సుమారు 10 గంటల సమయంలో పెండ్లి పనులు చూస్తూ, ముహుర్తం సమయంలో సుమారు 158 గ్రాముల బంగారు నగలు, రూ.1,35,000 నగదు కల్గిన బ్యాగును పక్కనపెట్టి వధూవరులను దీవించేందుకు వెళ్ళారు. తిరిగి వచ్చి చూడగా బ్యాంగ్ దొంగతనానికి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తన స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేరం జరిగిన తీరుని బట్టి లోతైన దర్యాప్తునకు తగిన మార్గదర్శకాలు, సలహాలు, సూచనలు చేశారు. ఒంగోలు తాలుకా సీఐ టి విజయకృష్ణ తన సిబ్బందితో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకొని అన్ని కోణాలలో, సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి వెళ్ళి, రాజ్ ఘర్ జిల్లా, సాన్సి నివాసి గ్రామంలో ముద్దాయిలను, చట్టంతో సంఘర్షణ పడిన బాలురులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి బంగారు నగలు, డబ్బులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.20.20 లక్షలు బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసును చేధించడంలో విశేష కృషి చేసిన అత్యంత ప్రతిభ చూపిన ఒంగోలు తాలుకా సీఐ టి విజయ కృష్ణ, తాలూకా ఎస్ఐలు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, అందరికి రివార్డ్స్ ప్రకటించారు.

**సమస్యల్లో ఎక్కువ భాగం భూములకు చెందినవే**
**అధికారులు బాధ్యతగా ఎందుకు పనిచేయరు?**
**రైతులను నెలల తరబడి తిప్పుకుంటారా?**
**ఇకనైనా మారండి... లేకుంటే రెవిన్యూ మంత్రికి ఫిర్యాదు చేస్తా**
**రెవిన్యూ అధికారులకు ఎమ్మెల్యే సీరియస్ వార్నింగ్**
**గ్రామసభలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



# రెవిన్యూ శాఖలో ప్రక్షాళన జరగాలి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 17)

భూసమస్యలను పరిష్కరించడంలో రెవెన్యూ అధికారుల పనితీరు సక్రమంగా లేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు, భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉలవపాడు మండలం ఆత్మకూరులో బుధవారం గ్రామసభ జరిగింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ హాజరయ్యారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిర్వహించిన రీసర్వే మొత్తం తప్పుల తడక అని, ఒకరి భూమిని మరొకరి పేరు మీద ఆన్లైన్ చేయడం, భూవిస్తీర్ణంలో హెచ్చుతగ్గులు లాంటి అనేక పొరపాట్లు జరిగాయన్నారు. వాటిని సరిచేసుకునేందుకు రైతులు నెలల తరబడి తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాంటి సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అయితే రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత వల్ల భూసమస్యల పరిష్కారం వేగంగా జరగడంలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భర్త మరణించిన పక్షంలో, భార్య పేరు మీద మ్యుటేషన్ చేయడానికి కూడా నెలల తరబడి ఎందుకు తిప్పుకుంటున్నారని అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు. గ్రామసభల్లో వచ్చిన అర్జీల గురించి పట్టించుకోకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ అధికారులపై రైతుల్లో రోజురోజుకూ అసహనం పెరిగిపోతోందని ఎమ్మెల్యే అన్నారు. ఇక పై రైతుల నుంచి వచ్చే ప్రతి అర్జీని వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిందేనని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆదేశించారు. ఒక సమస్యపై గ్రామ సభలో అర్జీ ఇస్తే... మళ్ళీ గ్రామసభ జరిగే లోపే దానికి పరిష్కారం చూపాలన్నారు. రెవిన్యూలో ప్రక్షాళన జరగాలని, అధికారులు ఇకనైనా పనితీరు మార్చుకోకపోతే, రెవిన్యూ మంత్రికి ఫిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లో భూములకు సంబంధించి సమస్యలు వచ్చినప్పుడు, ముందుగా గ్రామ పెద్దలు వాటిని అక్కడికక్కడే పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ మాట్లాడుతూ గ్రామసభల్లో అర్జీ ఇచ్చిన తర్వాత, అది పరిష్కారం అయ్యేవరకు నిరంతర పరిశీలన ఉంటుందని చెప్పారు. ఒకవేళ పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను కూడా అర్జీదారులకు తెలియచేయాలని అధికారులకు సూచించారు. స్థానిక అధికారులు సమస్యను పరిష్కరించకపోతే, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ టి శ్రీనివాసులు, (తరువాయి 4లో...)

## అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, మార్గనిర్దేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమం అమలులో భాగంగా, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ, మార్గనిర్దేశం కోసం కేంద్ర ప్రభారి అధికారులను నియమించారు. పర్సనల్, ప్రజా ఫిర్యాదులు మరియు పెన్షన్ల మంత్రిత్వ శాఖ, అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ కేబినెట్ కార్యదర్శిత్వం, పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం ఆదేశాల మేరకు, 2025 అక్టోబర్‌లో దేశవ్యాప్తంగా 219 జిల్లాలకు కేంద్ర ప్రభారి అధికారుల నియామకం జరిగింది. ప్రకాశం జిల్లాకు సంబంధించి, భారతీయ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సర్వీస్ కేడర్‌కు చెందిన శ్రీనివాసరావు వీరగంధం, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ మత్స్య, పశుసంవర్ధక మరియు డైరీ అభివృద్ధి శాఖ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తూ, కేంద్ర ప్రభారి అధికారిగా నియమితులయ్యారు. కార్యక్రమ మార్గదర్శకాల ప్రకారం, కేంద్ర ప్రభారి అధికారి ప్రతి త్రైమాసికంలో బ్లాక్‌లను సందర్శించి, అభివృద్ధి సూచికల పురోగతిని సమీక్షించి, ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించి, జిల్లా కలెక్టర్‌కు, భారత ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో, డిసెంబర్ 18 నుంచి 19 వరకు శ్రీనివాస రావు వీరగంధం యర్రగొండపాలెం ఆస్పిరేషనల్ బ్లాక్‌ను అధికారికంగా సందర్శించనున్నారు. ఈ పర్యటనలో కార్యక్రమ అమలు స్థితిగతుల పై సమీక్ష నిర్వహించి, జిల్లా, బ్లాక్ స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ పర్యటన ద్వారా ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలయ్యేలా దోహదం చేస్తుందని అధికారులు తెలిపారు.

## ప్రేమ, దయ, క్షమ, గుణాలకు ప్రతిరూపమే ఏసుక్రీస్తు

### డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 17)

ప్రేమ, దయ, క్షమ, గుణాలకు ప్రతిరూపమే ఏసుక్రీస్తు అని డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ లో ప్రీ క్రిస్మస్ వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా డిఆర్ఓ గంగాధర్ గౌడ్ క్రిస్మస్ కేకును కోసి అందరికీ పంచిపెట్టారు. ఇలాంటి క్రిస్మస్ సంతోషాలు అందరి జీవితాల్లో వెల్లివిరియాలని కోరారు. మనం అందరితో సమాధానం కలిగి ఉండాలని డిఆర్ఓ చెప్పారు. కుల, మత బేషజాలు మాని సోదరుభావంతో కలిసి ఉండాలన్నారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించడమే సమానత్వం పాటించడమన్నారు. మంచి మనసుతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని కలెక్టరేట్ ఏవో మల్లికార్జున రావు తెలిపారు. అందరికీ ఆయన ప్రేమను పంచి పెట్టారని, అదే మాదిరిగా బేధాభిప్రాయాలు లేకుండా సమానత్వంతో మెలగాలన్నారు. ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని జిల్లా సమాచార సంబంధాల శాఖ సహాయ సంచాలకులు వెంకట్రమణ అన్నారు. ఉద్యోగులంతా సమానత్వం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 17)

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో చీమకుర్తి పట్టణంలో విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలు మొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్ విశాఖపట్నంలో జరుగుతున్నయని ఈ మహాసభల్లో కార్మికులు, రైతాంగం, ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు చర్చించి భవిష్యత్తు పోరాటాలు నిర్ణయిస్తారని కార్మిక కర్షక ఐక్యతో ప్రైవేటీకరణ విధానాల మీద పోరాటాలు రూపొందించనున్నారని ఈ సభలు జయప్రదం కోసం విరాళాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా నాయకులు టి శ్రీకాంత్, అబ్బూరి వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీను, కె శ్రీనివాస్‌రెడ్డి, టి రామారావు, పి ఏడుకొండలు, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# పలు చోరీ కేసుల్లో ముద్దాయిలు అరెస్టు

మరో కేసు వివరాలు ఇలా....

ఆటోలో ప్రయాణిస్తున్న వృద్ధులను లక్ష్యంగా చేసుకుని బంగారం దొంగతనాలకు పాల్పడిన మహిళను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఆమె నుంచి సుమారు రూ.10 లక్షల విలువ గల బంగారం, నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన తొండ శాంతి అలియాస్ కాశమ్మ గతంలో కోళ్ల దొంగతనాలు చేసి, వాటిని అమ్ముతూ జీవనం సాగించేది. అయితే కోళ్ల దొంగతనాల ద్వారా పెద్ద మొత్తంలో డబ్బు లభించకపోవడంతో, తన తోడికోడళ్లతో పరిచయాలు పెంచుకొని, ఇద్దరు కలిసి ఆటోలు, బస్సుల్లో ప్రయాణం చేస్తూ ప్రయాణికుల వద్ద ఉన్న బంగారం మరియు నగదును దొంగతనం చేయడం ప్రారంభించారు. తన కూతురు వివాహం కోసం మూడు లక్షల రూపాయలు అప్పులు చేయగా, ఆ అప్పులు తీర్చడానికి ప్రయాణికుల బ్యాగుల్లో ఉన్న బంగారం, నగదును దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు.

ఈ క్రమంలో డిసెంబర్ 1వ తేదీ తెల్లవారుజామున ఉదయం 1.00 గంటకు నంద్యాల నుంచి ఆర్టీసీ బస్సు ఎక్కి, ఉదయం 6.00 గంటలకు నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకున్నారు. బస్టాండ్‌లో నేరం చేయడానికి అనుకూల అవకాశాన్ని గమనిస్తున్న సమయంలో, అక్కడ జిప్ సంచి, బ్యాగ్‌తో ఉన్న ఫిర్యాది మల్లిపెద్ది



ధనలక్ష్మి ఒంగోలు వెళ్ళే బస్సు ఎక్కారు. నిందితులు కూడా అదే బస్సు ఎక్కారు. తదుపరి ఫిర్యాదీ బస్సు దిగి ఆటో ఎక్కగా, నిందితులు కూడా అదే ఆటోలో ఎక్కి, జిప్ ఉన్న సంచిని మధ్యలో పెట్టుకొని కూర్చున్నారు. ఈ సమయంలో నిందితులు ఆటోలో ప్రయాణిస్తుండగానే ఫిర్యాదీ బ్యాగులో ఉన్న బంగారాన్ని దొంగతనం చేశారు. తన ఆదేశాలతో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ బాబు పర్యవేక్షణలో మద్దిపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగుల వెంకట సూర్య తన సిబ్బందితో కలిసి అన్ని కోణాలలో, సాంకేతిక పరిజ్ఞానంతో



దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో దొంగిలించిన బంగారు వస్తులను అమ్ముకొనుటకు మద్దిపాడు మండలంలోని గ్రోత్ సెంటర్ వద్ద నిలుచుని ఉండగా, మద్దిపాడు ఎస్ఐకి వచ్చిన సమాచారం మేరకు ఆమెను పట్టుకొని అరెస్టు చేసి ఆమె వద్ద నుండి రూ.10 లక్షలు విలువ చేసే బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకోవటంలో, అలాగే ముద్దాయిని అరెస్ట్ చేయటంలో ప్రతిభ కనపర్చిన మద్దిపాడు ఎస్ఐ జి వెంకటసూర్య, కానిస్టేబుల్ కరీం, సురేష్, మహిళ హోంగార్డు పద్మలను జిల్లా ఎస్పీ అభినందించి, రివార్డ్స్ ప్రకటించారు.

# రెవిన్యూ శాఖలో ప్రక్షాళన జరగాలి









ఎంపీడీవో బి సురేష్, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లి అవినాష్, గ్రామ సర్పంచ్ నాళం గోవిందమ్మ, పార్టీ నాయకులు బెల్లం కృష్ణమోహన్, అమరనేని రాములు, మద్దసాని మహేంద్ర, దేవినేని హనుమంతరావు అమరనేని శ్రీహరి, అమరనేని నాగయ్య, నాళం నారాయణరావు, నాళం పరమేశ్వరరావు, పోలుబోయిన శ్రీనివాసులు, చిరుతోటి గిరి, గంటా కృష్ణ, దాసరి వెంకటరావు, చింతల సింగయ్య, అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, బత్తిన రమేష్, మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవాడ ఎంబార్కేషన్ నుంచి హజ్‌యాత్రకు వెళ్లే వారికి కూటమి ప్రభుత్వం రూ.1లక్ష సాయం

### టీడీపీ ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ హర్షం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 17)



ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముస్లిం హజ్ యాత్రికులు ఒక్కొక్కరికి రూ.1లక్ష రూపాయలు అందించనున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించడం పట్ల జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్‌కు వెళ్లే వారికే ఈ సాయం అందుతుందని పేర్కొన్నారు. ఆదాయంతో సంబంధం లేకుండా విజయవాడ నుంచి వెళ్లేవారికి రూ.1లక్ష రూపాయలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మైనార్టీ శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ముస్లింలకు ఎప్పుడు టీడీపీ పార్టీ అండగా ఉంటుంది అనటానికి ఇదో నిదర్శనమని తెలిపారు. అత్యంత పవిత్రమైన మక్కా హజ్ యాత్రకు సంబంధించి ఈ సాయం చేయడంతో కూటమి ప్రభుత్వానికి రసూల్ మహమ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

## గాంధీ పేరును తీసివేస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)

పేర్లు మార్చి కాంగ్రెస్ పార్టీ ఘనమైన చరిత్రను బిజెపి ప్రభుత్వం చెరిపి వేస్తుందని, గాడ్సే వారసులు గాంధీజీ పేరు లేకుండా కుట్రలు పన్నుతున్నారని బుధవారం ట్రంక్‌రోడ్ లోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ప్రకాశం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. పేద ప్రజలకు కష్టకాలంలో అండగా ఉండేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 2005లో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీల ఆధ్వర్యంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. 140 కోట్ల మంది భారతీయులకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 70% పైగా వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించిన గొప్ప పథకం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అని ఆ పథకాన్ని గాంధీ పేరు లేకుండా చట్టం చేసేందుకు బిజెపి పార్లమెంట్లో ప్రవేశపెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సైదా తీవ్రంగా విమర్శించారు. ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరు తొలగించడం దేశ ప్రజలనుఅవమానించటమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మహాత్మా గాంధీ విగ్రహం వద్ద షేక్ సైదా ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటాలను, కాంగ్రెస్ పార్టీ జెండాలను చేబుని ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. గాంధీజీ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించిన అనంతరం షేక్ సైదా మాట్లాడుతూ బ్రిటిష్ వారి తుపాకీ గుళ్లకు ఎదురు నిలబడి బ్రిటిష్ వారిని తరిమికొట్టిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని, ఆరోజుల్లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి దేశవ్యాప్త ఉద్యమాలకు నాయకత్వం వహించారనితెలిపారు. సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం (దాండి మార్చ్), క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఎన్నో పోరాటాలు చేసి దేశ ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. నేడు బిజెపి, ఆర్ఎస్ఎస్ దేశ ప్రజలను హింసించటం, దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్ముకోవడం వంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ విధానం వల్ల దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలను తిప్పికొట్టి దేశాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని షేక్ సైదా అన్నారు. స్వదేశీ వస్తువుల వాడకం వల్ల దేశ సంపద పెరిగి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చన్న సిద్ధాంతంతో గాంధీ ఆలోచించారన్నారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరు సమానమేనని అంటరానితనం నిర్మూలన చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి సమన్వయకర్త కేకేసి రాష్ట్ర చైర్మన్ కైపు కృష్ణారెడ్డి, కొండేపి సమన్వయకర్త సతీష్, ఒంగోలు సమన్వయకర్త గౌస్, జిల్లా ఎస్సీ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు, కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధీర్‌వర్మ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ వలి, జిల్లా ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పైనం మధు, ఇరిగినేని వెంకట నర్సయ్య, జాకబ్, జిల్లా బీసీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కంట్రోల్ బోర్డ్ చైర్మన్ బొడ్డు సతీష్, మెంబర్ కృష్ణ బాబు, శ్రీనివాసరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, శ్రీనివాసరెడ్డి, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

### శిథిలావస్థ భవనం తొలగించి నూతన వసతి గృహం నిర్మించాలని సూచన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 17)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని శివనగర్ కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నివసిస్తున్న బాలికలతో ఆయన ఆప్యాయంగా మాట్లాడి, వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చలికాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిల్లలకు హితవు పలికారు. తనిఖీ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, వసతి గ ృహ భవనం చాలా పురాతనమై శిథిలావస్థలో ఉందని, అందువల్ల అక్కడ నివసిస్తున్న బాలికలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భవనం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో తరచూ పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకుని పురాతన వసతి గ ృహ భవనాన్ని తొలగించి వెంటనే నూతన భవనం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, లేకపోతే తక్షణమే మరమ్మతులు చేపట్టి బాలికలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలని సంబంధిత అధికారులను కోరారు. బాలికలు నిర్భయంగా, ఆరోగ్యవంతులుగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ స్పష్టం చేశారు.

## మండలంలో అఖిలభారత మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 17)

సిఐటియు అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా గోడ పత్రిక ఆవిష్కరణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎక్కంటి రాధ ఆవిష్కరించారు. హనుమంతునిపాడు మండల కేంద్రంలోని జరిగినటువంటి కార్మిక సంఘాల విస్తృత స్థాయి సమావేశంలో అంగన్వాడీ వర్కర్లు ఆశా వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయుటకు అన్ని సంఘాలు యూనియన్లు సహకరించి మహాసభల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తున్నటువంటి సిఐటియు భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ పోరాటాలకు రూపాలను విశాఖపట్నం మహాసభ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మ, తిరుపతమ్మ, చాముండేశ్వరి, లక్ష్మీదేవి, విజయ, కమలమ్మ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా 108 ఉద్యోగుల సమావేశం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)




ప్రకాశం జిల్లా 108 ఉద్యోగుల సమావేశం బుధవారం బి భాస్కర్ అధ్యక్షతన ఒంగోలులోని సిఐటియు జిల్లా కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్నా గాలి రెడ్డి , జిల్లా ట్రెజరర్ కే ఆదామ్ , కే నాగరాజు, ఎండి దినేష్ ఇంకా ఇతర కార్మికులు పాల్గొన్నారు .ఈ సమావేశంలో కాలం సుబ్బారావు మాట్లాడుతూ 108 నిర్వహణ భవ్య యాజమాన్యానికి వచ్చిన తర్వాత 108 ఉద్యోగుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా ఉన్నదని ప్రభుత్వం జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. భవ్య యజమాని వచ్చిన తర్వాత పనిష్మెంట్ల పేరుతో జీతాలు కోత విధిస్తుందని ఒకరోజు పర్మిషన్ తో సెలవు తీసుకున్న రెండు రోజులు జీతాలు కట్టింగ్ చేస్తూ దారుణానికి ఒడిగడతా ఉందని విమర్శ చేశారు. ఇప్పటివరకు గతం నుంచి పెరుగుతున్న ధరలతో సంబంధం లేకుండానే యాజమాన్యాలు ఇష్టం వచ్చిన పద్ధతుల్లో రిలీవింగ్ బిల్లులు టిఎ రూపంలో ఇచ్చేవాళ్లు. 12 గంటలు డ్యూటీకి 175 రూపాయలు ఇచేవారు. 24 గంటలు డ్యూటీ లోరెండు వందల యాభై రూపాయలు ఇచ్చే పరిస్థితి కాస్త ఇప్పుడు 15 కిలోమీటర్లు, 25 కిలోమీటర్లు నిబంధనలు పెట్టి వంద రూపాయలు 12 గంటలకి, 150 రూపాయలు 24 గంటలకి ఇస్తామని చెప్పి యాజమాన్యం చెప్పటం దారుణమని చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తీయలు పెంచాలని కిలోమీటర్ల నిబంధనలు ఎత్తివేయాలని కోరారు .కారణం తక్కువ కిలోమీటర్ల వారు వాహనం వదిలి ఇంటికి వెళ్లి భోజనాలు చేసి రాలేరు. వాహనం దగ్గరనే డ్యూటీ టైం అంతా కనిపెట్టుకొని ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయి .కాబట్టి వీటిని ద ృష్టిలో పెట్టుకొని యాజమాన్యం వ్యవహరించాలని చెప్పి విజ్ఞప్తి చేశారు .చాలా కాలం నుంచి పనిచేస్తున్న , పైలెట్లు అందరికీ కొత్తగా యాజమాన్యం ఎగ్జామ్స్ పెట్టి పాసు ,ఫెయిల్ పేరుతో సర్టిఫికెట్లు ఇస్తోంది. ఫెయిల్ పేరుతోటి ఇప్పటిదాకా పనిచేసినటువంటి వాళ్ళందరికీ ఉద్యోగాలు ప్రమాదంలో పడతాయని భయాందోళనరేకొట్టించేవిధంగా యాజమాన్యం వ్యవరిస్తా ఉంది. ఇది మానుకోవాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నాం. అదే విధంగా ఆరు నెలలైనా ఇంతవరకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వలేదు. జీతాల్లో కోతలు జరుగుతా ఉన్నాయి. వీటిని సక్రమంగా కార్మిక నిబంధనలు ఆనుగుణంగా యాజమాన్యం వ్యవహరించాలని లేకుంటే ఆందోళన బాటు పట్టవలసివస్తుందని సుబ్బారావు హెచ్చరించారు. గత అరవిందూ యాజమాన్యం నుంచి రావలసిన గ్రాట్యూటీ ,ఎర్రర్ లీవ్స్ తాలూకు డబ్బులు ఇంతవరకు రాలేదు. వాటిని ప్రభుత్వం జోక్యం చేసుకొని అరవింద యాజమాన్యం నుండి రావలసిన డబ్బులు ఇప్పించాలని కోరారు. భవ్య యాజమాన్యం కార్మిక చట్టాలను అమలు జరపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాట్లాడిన జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న గాలిరెడ్డి మాట్లాడుతూ మన సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో మన యూనియన్ చేసిన కార్యకలాపాల నివేదికని ప్రవేశపెట్టారు. ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయటానికి 108 ఉద్యోగులందరూ కంకణ భక్తులు కావాలని కోరారు. జనవరి 4న విశాఖపట్నంలో జరిగే కార్మిక మహా ప్రదర్శన బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# వాహనదారులకు రోడ్డు భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ నియమాల పై విస్తృత అవగాహన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)




ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, పోలీస్ అధికారులు సీఐలు, ఎస్ఐలు, వారి సిబ్బంది కలసి బుధవారం వారి పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్డు భద్రత నియమాలు, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి, వారికి ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు, ముఖ్యంగా తలకు తీవ్ర గాయాలు, ప్రాణ నష్టం ఎలా జరుగుతుందో ఉదాహరణలతో వివరించారు. హెల్మెట్ అనేది కేవలం ట్రాఫిక్ నిబంధన మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి జీవితాన్ని కాపాడే అత్యంత ముఖ్యమైన రక్షణ సాధనమని పోలీసులు స్పష్టంగా తెలియజేశారు. హెల్మెట్ లేకుండా పట్టుబడిన ప్రతి ద్విచక్ర వాహనదారుడితో ఇకపై ఎప్పుడూ హెల్మెట్ ధరించి వాహనం నడుపుతామని, తమ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులను కూడా హెల్మెట్ ధరించేందుకు ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన తెలిపారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగినా ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని, హెల్మెట్ ధరించటం ద్వారా మీ భద్రత మరియు మీ కుటుంబం యొక్క ఆనందం గురించి ఆలోచించాలని తెలియచేసారు.అవగాహనతో పాటు అవసరమైన చోట చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.





## రౌడీ షీటర్స్‌కు కౌన్సెలింగ్







(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 17)

పొదిలి సీఐ ఆఫీసు నందు పొదిలి,కొనకనమెట్ల, తర్లుపాడు మండల పరిధిలోని అందరూ రౌడీ షీటర్స్ కు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ డివిజన్ పోలీస్ అధికారి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు క్షణకావేశంలో తీసుకున్న నిర్ణయాలు జీవితాలను నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు వీధిన పడే పరిస్థితులు దాపరిస్తాయని తెలిపారు. ఇకనుండి అయినా ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలని, తప్పుడు మార్గాలను విడనాడాలని ఆకాంక్షించారు. ఒక్కసారి పోలీస్ రికార్డుల్లో పేరు నమోదు అయితే కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉండవలసి వస్తుందని, మానసిక ప్రశాంతత లేకుండా జీవనం సాగించడం జరుగుతుందని అన్నారు, అంతేకాకుండా కుటుంబ విలువల గురించి వివరిస్తూ, ప్రధానంగా నేటి యువతరం చెడు మార్గాల వైపు ఆకర్షితులు అవుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో మంచి మార్గంలో నడవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంమ రాజేష్ కుమార్, పొదిలి ఎస్ఐ వి వేమన, కొనకనమిట్ల ఎస్ఐ బి శ్రీకాంత్, టీపీపల్లి ఎస్ఐ బ్రహ్మనాయుడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 80 అడుగులతో ట్రంక్ రోడ్డు విస్తరణ పనులు ప్రజలు సహకరించాలి

### కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)

ట్రంకు రోడ్డు 80 అడుగుల విస్తరణలో ప్రభావితమగు భవనములను సర్వే చేసి మార్కింగు యిచ్చుట గురించి ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలో ట్రంకు రోడ్డు విస్తరణకు సంభందించి గతంలో జెబీఎం చర్చి సెంటర్ నుండి ఓల్డ్ మార్కెట్ వరకు ప్రస్తుతం 42’ 0” , 49’0” గా ఉన్న రోడ్డును 100 అడుగులకు గాను ఆమోదించి మార్కింగ్ ఇవ్వడం జరిగిందని నగరపాలక కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. అనంతరం సదరు భవన, షాపు యాజమానుల అభ్యర్ధన మేరకు సదరు 100 అడుగుల ప్రతిపాదిత మాస్టరు ప్లాను రోడ్డును కౌన్సిల్ తీర్మానం మేరకు 80 అడుగులకు రహదారి అభివృద్ధి ప్రణాళికను ఆమోదించి విస్తరణ చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. కావున సదరు రోడ్డుకు అనగా జెబీఎం చర్చి సెంటర్ నుండి ఓల్డ్ మార్కెట్ వరకు ఇరు వైపులా గల ప్రభావిత భవనములను మరలా సర్వే చేసి 80 అడుగులకు గాను మార్కింగ్, ప్రభావిత సర్వే స్కెచ్‌లను తయారు చేసి, నష్టపరిహారమును అంచనా వేసి, సంబంధిత అధికారులకు పంపవలసిన అవసరం ఉందన్నారు. సదరు ట్రంకు రోడ్డు నందు జేబీఎం చర్చి సెంటరు నుండి ఓల్డ్ మార్కెట్ రోడ్డు వరకు నష్ట పరిహారమును అంచనా వేయు నిమిత్తం సెంటర్ లైను నుండి ఇరువైపులా 40 అడుగులకు (మొత్తం 80 అడుగులకు) సర్వే చేసి మార్కింగ్ ఇచ్చుటకు గాను సదరు భవన, షాపు యజమానులు ఒంగోలు నగర పాలక సంస్థ వారికి సహకరించాలని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.



# జిల్లా ఏర్పాటుతో అభివృద్ధి యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిసెంబర్ 17)

మార్కాపురం జిల్లా ఏర్పాటుతో అభివృద్ధి త్వరిగతిన జరుగుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తువ్వపాడు గ్రామంలో బుధవారం సాయంత్రం మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసిన సందర్భంగా కృతజ్ఞతగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా వెనుకబడ్డ పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మార్కాపురం జిల్లా కావడమే లక్ష్యంగా తన తండ్రి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి 63 రోజుల పాటు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన పోరాటాలను అప్పటి వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కానీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆ నాడు చేపట్టిన పోరాటాన్ని గుర్తించి ఆయన ఎన్నికల హామీల్లో భాగంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని మాటిచ్చారన్నారు. ఆ మాటకు కట్టుబడి నేడు చంద్రబాబునాయుడు మార్కాపురం జిల్లాను ప్రకటించడం పశ్చిమప్రాంత ప్రజానీకానికి చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రాధాన్యత అర్థమవుతుందన్నారు. త్వరలోనే నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా అభివృద్ధి పరుగులు పెట్టడం ఖాయమన్నారు. అందుకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, కందుల అభిమానులు తమ కుటుంబానికి అండగా నిలవాలన్నారు. అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్తను కాపాడుకోవడం తన బాధ్యత అన్నారు. అనంతరం చంద్రబాబునాయుడు, కందుల నారాయణరెడ్డి చిత్రపటాలను పాలతో అభిషేకం చేసి ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, వెలిగొండ దేవస్థాన ఛైర్మన్ కుందూరు కాశిరెడ్డి, కనకం నరసింహారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వరికూటి రామిరెడ్డి, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాటం రాజు, అంకాల రోశయ్య, యర్రారెడ్డి, తిమోతి, లక్ష్మయ్య, రామిరెడ్డి, ఏసయ్య, ఈశ్వరయ్య, వెంకటేశ్వరరెడ్డి, చిన్న బ్రహ్మయ్య, సురేష్, కోటేశ్వరరావు, కొండయ్య, దినయ్య, శంకర్, మోహన్‌రావు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

**చిన్నారికి ఆశీర్వచనాలు**

మార్కాపురం మండలంలోని మూలవంతునిపాడు గ్రామంలో టీడీపీ నాయకులు సత్యంరెడ్డి మనవడి జన్మదిన వేడుకల్లో యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## మండల పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

## నేర ప్రవృత్తిని వదిలి సత్ప్రవర్తన కలిగి జీవించాలి

చీమకుర్తి సీఐ ప్రసాద్





**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 17)**
చీమకుర్తి మండల పరిధిలో రౌడీ షీటర్లను పిలిచి పోలీస్ స్టేషన్ నందు సి ఐ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు. నేరచరిత్ర కలిగిన వారు వారి పాత జీవితాన్ని వదిలి, కొత్త జీవితాన్ని మొదలు పెట్టాలని, తగాదాలు, దొంగతనాలు, రౌడీఇజం వంటి సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని, లేదంటే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని తెలియజేశారు.

## 16వ వార్డు భగత్ సింగ్ కాలనీలో నూతన డ్రైనేజీకి శంకుస్థాపన








**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 17)**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని 16వ వార్డులో భగత్ సింగ్ కాలనీలో నూతన డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు. అనంతరం తర్లుపాడు రోడ్డులోని పెద్ద ట్యాంకు వద్ద కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన చేశారు. తర్లపాడు మండలంలోని నాగేళ్ల ముడుపు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రకటించిన నారా చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌ను పరిశీలించి పిల్లలకు మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని ప్రధానోపాధ్యాన్ని అడిగి తెలుసుకుని స్కూలు స్థితిగతులు గురించి తెలుసుకున్నారు. అనంతరం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా చేలోకి వెళ్లి కంది పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి మండల వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆచూకీ తెలపగలరు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)**



బుధవారం ఉదయం సుమారు 6 గంటలకు సమయంలో దేవరాజు గట్టు- కుంట మధ్యలో తోకపల్లి గ్రామ సమీపాన ఎన్‌హెచ్ 544-డీ నేషనల్ హైవే పైన గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రోడ్డు ప్రమాదంలో గాయాలై ఒంగోలు ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ వ్యక్తి ఎవరన్నది అతని ఆచూకీ తెలియడం లేదు. ఎవరన్నది తెలిసిన యెడల ఈ పెద్దారవీడు ఎస్ఐ 9121102186 నెంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్ఐ తెలిపారు.



# నాగేళ్లముడుపు గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి













**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 17)**
మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మండలంలోని నాగేళ్లముడుపు గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఆ గ్రామ టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు మార్కాపురం జిల్లా సాధన కోసం అహర్నిశలు కృషి చేసి పశ్చిమ ప్రాంత ప్రజల యొక్క చిరకాల వాంఛను నెరవేర్చిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఆ గ్రామ టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తర్వాత వ్యవసాయ అధికారులు నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమం, డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండర్ మీటింగ్ ర్యాలీ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. అనతంతరం ఈ కార్యక్రమాలన్నింటి పై గ్రామ నడిబొడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో కందుల మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంత వాసుల ఓట్లు దండుకున్నారే కానీ అభివృద్ధిని విస్మరించారన్నారు. జిల్లాల విభజనలో పశ్చిమ ప్రాంత ప్రజలకు మొండి చేయి చూపించారన్నారు. దీంతో జిల్లా సాధన కోసం సుమారు 66 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటికీ ఆనాటి ప్రభుత్వం మనకు జిల్లాను ప్రకటించడంలో అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎన్నికల సమయంలో మార్కాపురంలో నిర్వహించిన బహిరంగ సభకు నారాచంద్రబాబునాయుడు హాజరై అధికారంలోకి రాగానే ఆయన పుట్టినరోజు కానుకగా పశ్చిమ ప్రాంత ప్రజల కోరిక మేరకు జిల్లాను ప్రకటించడమే కాక త్వరలో వెలుగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసే బాధ్యత తనదేనని వాగ్దానం చేశారన్నారు. దీంతో పశ్చిమ ప్రాంత ప్రజల యొక్క స్థితిగతులను తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించడంతో ఈ ప్రాంత ప్రజల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయన్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రజలందరూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకాలను చేయడం మొదలు పెట్టారన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం గాడి తప్పిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నింటిని ఒక్కొక్కటి దశల వారీగా పూర్తి చేసుకుంటూ సూపర్ హిట్ అయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు, యువతకు విద్య, వైద్యం, ఉపాధి లేక కేవలం దౌర్జన్యాలు, కక్షలు, కార్పన్యాలతో రాష్ట్రం రావణ కష్టంగా మారిందన్నారు. వైసీపీ నాయకులు జిల్లాను ప్రకటించ లేదు, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయలేదు. అయినప్పటికీ వారు మన ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఎంతవరకు సబబు అని అన్నారు. వీరందరి విమర్శలను ప్రజలే తిప్పికొట్టాలని ఆయన హితవు పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని కందుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతు పక్షపాతి కాపాడడం వలన పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాలను ప్రవేశపెట్టి రైతులకు సీజనల్ వారీగా పండించిన పంటలకు అధికారుల ద్వారా తగిన సూచనలు ఇప్పించి అధిక దిగుబడులను పొందే విధానాలను ఎప్పటికప్పుడు అధికారుల ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. రైతులను కోటీశ్వరులను చేయడమే ఆయన ముఖ్య ఉద్దేశం అన్నారు. రైతుల కళ్ళలో ఆనంద భాష్పాలు చూడటమే ఆయన కోరిక అన్నారు. అన్ని పార్టీల వారికి అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. కంది పంటలను పరిశించారు. అనంతరం డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జండర్ మీటింగ్ ర్యాలీని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ముందుచూపుతో మహిళలందరూ ఇతరుల మీద ఆధార పడకుండా వారంతట వారే ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరు చేపట్టలేని ఇలాంటి మంచి కార్యక్రమాలను గతంలోనే ప్రారంభించారన్నారు. ప్రత్వం ప్రవేశపెట్టిన అన్ని రంగాల్లో మహిళా సోదరీమణులు పాల్గొని సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్నారు. ఏ ప్రభుత్వం మంచిదో, ఏ నాయకులు మీ అభివృద్ధి కోసం, మీకోసం అహర్నిశలు కృషి చేస్తున్నారో ఒకసారి మీ ఇళ్లలో కూర్చొని మీరే చర్చించుకోవాలన్నారు. ఇదే ప్రభుత్వంలో నాయకుల పై భవిష్యత్తులో కూడా మీ ఆశీర్వాదాలు పుష్కలంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు, వెలుగు ఏపీఎం, సీసీలు, వివోఏలు, తెలుగుదేశం మండల టిడిపి అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మండల మాజీ ఎంపీపీ పులివెందుల ఏసుదాసు, కందుల చిట్టిబాబు, టి చలమారెడ్డి, జి రామయ్య, బుడ్డయ్య, శాంతయ్య, వీరస్వామి, కే నారాయణరెడ్డి, ఎస్ కోటిరెడ్డి, జి నరసింహారావు, నాగేళ్ల ముడుపు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయం

టిడిపి నాయకులు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 17)**
మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల మండలంలోని ఈగలపాడు, ఏలూరు గ్రామ పంచాయతీల్లో బుధవారం మండల టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు ఇచ్చిన తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి





చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అవులూరి యలమంద, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మండల తెలుగుయువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, రాజు, తానికొండ వెంకట్రావు, ఏలూరు సొసైటీ ప్రెసిడెంట్ ఉలవా గోపి, పట్టణ, మండల, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన






**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 17)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్చుటను వ్యతిరేకిస్తూ కనిగిరి ఎంపీడీవో ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చుట చట్టాన్ని నిర్వీర్యం చేయడమేనని అన్నారు. సిపిఐ కనిగిరి మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ అధ్యక్షత ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జి తిరుపాలు, ఏఐవైఎఫ్ పోతల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు షేక్ కాసింపీరా, విద్యార్థి సంఘ నాయకులు సిహెచ్ పవన్ కళ్యాణ్, కోటయ్య, అంకమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్, షర్మిలమ్మ జన్మదినోత్సవ వేడుకలు

## కేక్ కత్తిరించి కార్యక్రమాలు ప్రారంభించిన డిసిసి అధ్యక్షులు షేక్ సైదా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి జన్మదిన వేడుకలు, సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా కార్యకర్త లతో కలిసి కేక్ కట్ చేసిన అనంతరం షేక్ సైదా మాట్లాడుతూ నిత్యం పేద ప్రజలకు అందగా ఉంటు రాష్ట్ర వ్యా ప్తంగా అనేక పోరాటాలు చేస్తూ, పేదల అభివృద్దే లక్ష్యంగా, రైతు లకు ప్రభు త్వాల నుండీ హక్కుగా రావాల్సిన గిట్టుబాటు ధర,నాణ్య మైన విత్తనా లు, ఎరువులు, ప్రతి పేదవారికి ఉచిత వైద్యం, విద్య అందించాలన్నారు. ప్రతి పేదవారు ముఖంలో చిరునవ్వులు చూడాలన్న తండ్రి ఆశయ సాధన కోసం వైఎస్ షర్మిలరెడ్డి ప్రతినిత్యం తపన పడుతూ, పేద ప్రజల అభివృ ద్ధిని చూడాలన్న ఆమె మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని సైదా అన్నారు.

**జిల్లా కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "సెమీ క్రిస్టమస్ వేడుకలు"**

13వ శతాబ్దంలో జన్మించిన యేసుక్రీస్తు భూమిపై కేవలం 33 సంవత్సరాలు మాత్రమే జీవించారని, ఆయన జీవితంలోని చివర మూడు సంవత్సరాలు ఎక్కువగా గుర్తుంచుకుంటారని, శాంతి మార్గాన్ని బోధిస్తూ, దేవుని ప్రేమ, పశ్చాత్తాపం, ఇతరులను ప్రేమించడం, అద్భుతాలు చేయడం, వ్యాధిగ్రస్తులను నయం చేయడం, ఆహారం పెట్టడం వంటివి చేసారని సైదా అన్నారు. యేసు బోధనల వలన యూదు మత పెద్దలు, రోమన్ల ఆగ్రహానికి గురై, అన్యాయమైన విచారణ తరువాత సిలువ పై ఏసు క్రీస్తు మరణించారని, మూడవ రోజు తిరిగి లేచి పునరుత్థానం చెందారని క్రైస్తవులు నమ్ముతారని, క్రీస్తు అంటే అబిషిక్తుడు అని అర్థం అని షేక్ సైదా తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త కేకేసి రాష్ట్ర చైర్మన్ కైపు కృష్ణారెడ్డి, కొండేపి సమన్వయకర్త శ్రీపతి సతీష్, జిల్లా ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్నరాజు, కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదీర్ వర్మ, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ వలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పైనం మధు, ఇరిగినేని వెంకట నర్సయ్య, జాకబ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, జిల్లా ఎన్నికల కంట్రోల్ బోర్డ్ చైర్మన్ బొడ్డు సతీష్, మెంబర్ కృష్ణ బాబు, శ్రీనివాసరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)



ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి న్యాయవాది ముప్పరాజు నాగేశ్వర రావు ఒంగోలు నిర్మల్ నగర్‌లోని





సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం నూతన అధ్యక్షుడిగా మండవ మురళీకృష్ణ, ప్రధానకార్యదర్శి ఆలా హనుమంత్ రావు, ఉపాధ్యక్షులుగా అబ్బూరి నవీన్ కుమార్, పావులూరి బాపయ్య చౌదరి, కోటపాటి కాశీరావు, కోశాధికారిగా మందాడి రాఘవ రావు, సంయుక్త కార్యదర్శిగా రావుల పద్మజ, 18 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృత్షతలు తెలిపారు. గత సంవత్సర కాలంలో మా ఆడ్హాక్ కమిటీ ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని, భవిష్యత్తులో మీ అందరి సహకారంతో విద్యా, వైద్యం, స్వయం ఉపాధి, క్రీడలు వంటి అంశాలలో ప్రోత్సహిస్తామని చెప్పారు.

## రాష్టాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం

### రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ ఏ రవినాయుడు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)

రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ ఏ.రవినాయుడు అన్నారు. క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఒంగోలులోని పి.ఆనంద్ ఇండోర్ స్టేడియంను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవినాయుడు మాట్లాడుతూ, 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం క్రీడా పాలసీని తీసుకువచ్చి రాష్ట్రంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్లక్ష్యం చేసిందన్నారు. తమ ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం ఇస్తోందన్నారు. క్రీడాకారులకు ఉద్యోగాల్లో 3శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని, ఎటువంటి పరీక్షలు లేకుండా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో 421 మంది క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఫెన్సింగ్ అసోసియేషన్ కు గుర్తింపు లేదని ఆయన స్పష్టం చేశారు.

# ఒక రోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమం






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)

స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వారి ఆదేశాల మేరకు బుధవారం ఒంగోలు నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్ నందు ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని శానిటరీ, అమినిటీ, వెల్ఫేర్ సెక్రటరీలకు ఒక రోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం నందు ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధతతో అభ్యసించాలని కోరారు. మరియు స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఒంగోలు గా తీర్చిదిద్దాలంటే, అందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వారు వచ్చినప్పుడు వారికి అందించాలని స్వచ్ఛత విషయంలో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ ఒంగోలు గా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ తడి పొడి హానికర ప్లాస్టిక్ వేస్ట్ మరియు ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాల పై శిక్షణ ఇవ్వడం జరిగినది. యం.యస్.డబ్ల్యూ బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, యం.యస్.డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్ గా కె శ్రీనివాస్, హరీష్ ఇందులో పాల్గొని శిక్షణ ఇవ్వటం జరిగింది. పురపాలక ప్రజలలొ మార్పు రావాలంటే ముందుగా మన ప్రవర్తనలో మార్పు రావాలని కమీషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సిబ్బంది, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది, పాల్గొన్నారు.

# రూ.80 లక్షలతో సిసి రోడ్డుకు శంకుస్థాపన

## కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గూడూరి ఎరీక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిసెంబర్ 17)



పుల్లలచెరువు మండలంలోని కవలకుంట్ల గ్రామంలో ఏళ్ల తరబడి ఆర్ అండ్ బి రోడ్డు ప్రధాన సమస్యగా మారింది.చినుకు పడితే చాలు జారుడు బండల మారుతుంది. ప్రయాణికులు, రైతులు,పాఠశాలకు వెళ్లి విద్యార్ధులకు ఈ రోడ్డులో నడవాలంటే పెద్ద సవాలుగా ఉండేది. అత్యవసర సమయంలో అంబులెన్స్ రావాలంటే ఎప్పటికో వస్తుంది.కానీ కూటమి ప్రభుత్వంలో గూడూరి ఎరీక్షన్ బాబు చొరవతో బుధవారం కవకుంట్ల గ్రామానికి ప్రధానమైన ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి రూ.80 లక్షలతో శంకుస్థాపన జరగడంతో కవలకుంట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.పుల్లలచెరువు మండలం కవలకుంట్ల గ్రామంలో దశాబ్ద కాలంగా సమస్యగా మారిన ప్రధాన ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి మంగళవారం శుభారంభం జరిగింది.యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎరిక్షన్ బాబు చొరవతో కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో వెంటనే పనులు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో పట్టించుకోకుండా వదిలేసిన ఈ ప్రధాన రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ కార్యక్రమంలో ఇంచార్జితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు పోట్ల గోవిందు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ భూమి పూజలో పాల్గొన్నారు. వీరితోపాటు ఎంపీటీసీ పెద్దిటి వెంగయ్య,గ్రామ సర్పంచ్ ఆవుల వెంకటరెడ్డి, తహసిల్దార్ కె వెంకటేశ్వరరావు, ఇంచార్జీ ఎంపీడీవో మరియదాసు, రాష్ట్ర తెలుగు రైతు కార్యవర్గ సభ్యుడు కాకర్ల కోటయ్య, మండల నాయకులు బోగోలు వెంకట సుబ్బారెడ్డి, గజ్వల్లీ భాస్కరరావు, పుల్లలచెరువు సొసైటీ అధ్యక్షుడు పాతకోటి రామిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాదరయ్య, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు కేశనపల్లి బక్కయ్య, మేడికొండ లక్ష్మణరావు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేర రహిత సమజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)

నేరాల నివారణ, దర్యాప్తులో సీసీ కెమెరాలు ఒక ముఖ్యమైన మూలస్తంభంగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రతలను పరిరక్షించడంలోనే కాకుండా, కేసులను త్వరితగతిన ఛేదించడంలో కూడా సీసీ కెమెరాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాల గుర్తింపు సులభతరం అవడమే కాకుండా ప్రజలకు మరింత మెరుగైన భద్రత కల్పించడంలో సహాయపడుతున్నాయి. ఈ క్రమంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నివారణ, గుర్తింపునకు గాను, క్విస్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ ఎన్ సూర్యకల్యాణ చక్రవర్తి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 50 సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం అవసరమైన అన్ని పరికరాలను అందజేశారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు సీసీ కెమెరాలను అందచేయటం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో సాంకేతికత పాత్ర ఎంతో కీలకమని, నేరాల కట్టడికి నిరంతర చర్యలు చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగ్, రహదారి ప్రమాదాలు, రద్దీ ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలు, అలాగే ఇతర నేరాలకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాల్లోపెళ్లూరు నుండి మంగమూరు వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

## యుటీఎఫ్ ధర్నాను జయప్రదం చేయండి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 17)

యుటిఎఫ్ ప్రకాశం జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన సాయంత్రం 4:30గంటల నుండి ప్రకాశంజిల్లా కలెక్టరేట్ వద్ద వివిధ ఉపాధ్యాయ సమస్యలపై ధర్నా నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, డి. వీరాంజనేయులు సంయుక్త ప్రకటనలో తెలిపారు. సీనియర్ టీచర్లకు 2010 ముందు అపాయింట్ అయిన టీచర్లకు టెట్ రద్దు చేయాలని ఆ మేరకు విద్యా హక్కు చట్టం సవరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలన్నారు. ఎస్ఎస్‌సి 100 డేస్ ప్రోగ్రాంలో విద్యార్థుల శారీరక మానసిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆదివారాలు, సెలవు రోజులలో క్లాసులు రద్దు చేయాలని. ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల ప్రోగ్రాం అమల్లో కూడా విద్యార్థులకు స్వేచ్ఛగా వారికి రాని అంశాలు నేర్పించే అవకాశం కల్పించాలన్నారు. సింగిల్ టీచర్లు సెలవులు విషయంలో ఓహెచ్ లు ఉపయోగించుకొనే విషయంలో పడుతున్న ఇబ్బందులను తొలగించాలని తెలిపారు. గురుకుల సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయుల పట్ల ఆ శాఖ పై అధికారుల నుండి కింద అధికారుల వరకు వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలని చెప్పారు. జిల్లాలో కొన్ని మండలాల్లో ఎంఈఓ లు టీచర్ల పట్ల ప్రత్యేకించి మహిళా ఉపాధ్యాయుల పట్ల వ్యవహరిస్తున్న తీరు సరి చేసుకోవాలన్నారు. ఈ సంవత్సరానికి చివరి పోరాట కార్యక్రమం కనుక ఎక్కువ మంది హాజరు కావాలన్నారు. ప్రత్యేకించి మహిళా కార్యకర్తలు, నాయకత్వం ఎక్కువమంది హాజరవ్వమని కోరుతున్నామన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కి ప్రాతినిధ్యం ఇవ్వడం డీఈవోతో సమస్యల పై చర్చించడం సమస్యల పరిష్కారం కోసం పట్టుబట్టడం జరుగుతుందని తెలిపారు.

# రైతుల జీవితాల్లో వెలుగులు నింపటమే మా లక్ష్యం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, డిసెంబర్ 17)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయ విధానాల్లో పెరటి తోటల పెంపకం పై సంబంధిత అధికారులతో ముందుగా ప్రసంగించడం ముందుగా జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాలదివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండా మోకాలడ్డుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించడంలో వివక్షత చూపించారన్నారు. అప్పట్లో మేము ప్రతిపక్షంలో ఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లాసాధన కోసం సుమారు 63 రోజుల పాటు రిలే నిరాహారదీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆ సమయాలలో పోలీసులతో మమ్ములను దీక్షలు చేయకుండా లాటిలను ఉపయోగించి మా పై అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్‌లో బంధించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగపడటం లేదని గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పరిపాలన విధానాన్ని చూసి వైఎస్ఆర్ పార్టీ వాళ్లు జీర్ణించుకోలేక కోటి సంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీల పై గ్రామ గ్రామాన తప్పట్లతో మేళతాళాలతో ఊరేగుతున్నారన్నారు. అలాంటి వారికి మీరే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటం ప్రభుత్వం పై మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితో పాటు, మన ఆరోగ్యాలు కూడా చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటు మన ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. సీజనల్‌గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలిగే విధంగా ప్రభుత్వం కలిగిస్తుందన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటలపై వారి సలహాల ప్రకారం ఎరువులను ఉపయోగించి లాభసాటిగా మారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమే అన్ని విధాల నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నిరందిస్తారన్నారు. ప్రతి రైతు డిమాండ్‌తో కూడిన పంటలను సాగు చేసుకోవాలన్నారు. వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిటెక్లాంటి పరిస్థితి కల్పించిందన్నారు. రైతులు బాగుపడాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి విధానాలను అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రూ.13 వేల కోట్లతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పరిశ్రమలను 175 నియోజకవర్గాలలో ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను సంబంధిత అధికారులతో నమోదు చేయించుకుని కరువు కాటకాలు సంబంధించినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి ఫసల్ బీమా లాంటి పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో, సూపర్ హిట్ అయిందన్నారు. రూ.20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లి ఏ ప్రభుత్వంమంచిదో మీరే బేరోజు చేసుకోవాలన్నారు. ప్రజా తీర్పుకు మించిన తీర్పు మరొకటి లేదన్నారు. అనంతరం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయినా మార్కాపురం జిల్లాగా ప్రకటించిన రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి గ్రామ మహిళలు, టిడిపి నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం తెలుగుదేశం నాయకులు బొగ్గు శేఖర్‌రెడ్డి దుప్పట్లు పంపిణి చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

### ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 17)

ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 35 అర్జీలు వచ్చాయి వినుకొండ పట్టణముతోపాటు గ్రామాల్లో పింఛన్లు, భూ సమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు పొందిందన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సభ్యుల సమావేశ



(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, డిసెంబర్ 17)

మండల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సభ్యుల సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. డికె నకార, వైవి చంద్రచూడ్ పెన్షన్లకు సుప్రీంకోర్టులో పోరాడి 17 డిసెంబరు 1982 సంవత్సరాన పెన్షన్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా సి కోటారెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి బీవీ సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు ఐ శంకర్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు వీరనారాయణ, బిబిఎల్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కేసిహెచ్ వెంకటరామయ్య, కోశాధికారి నందిరెడ్డి హాజరయ్యారు. సమావేశానికి 95 మంది సభ్యులు హాజరయ్యారు. సభ్యులందరికీ భోజన వసతి, గిఫ్ట్, క్యాలెండర్, సీనియర్ సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం జాతీయగీతంతో ముగిసింది.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 17)

వినుకొండ పట్టణంలోని బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ వేదికగా దైవ సేవకుల క్రిస్మస్ వేడుకలు, జిప్స్ చర్చ్ బంజారా పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ లోకరక్షకుడు యేసుక్రీస్తు జన్మదినం మానవాళికి శాంతి, ప్రేమ, కరుణను పంచుతుందన్నారు. బంజారా పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలను ఆయన కొనియాడారు. క్రైస్తవ సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన


## ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 17)

శ్రీ వేణూతల కాటమరాజు గంగాభవాని స్వామివార్ల దేవస్థానంలి నందు యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమం కమిటీ ఆలయ చైర్మన్ గుమ్మ గంగరాజు, ముఖ్య బాధ్యులు పిఎల్పి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం అనంతరం దేవస్థానంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి నీటిబోరుకు టెంకాయ కొట్టి ప్రారంభించారు. స్వచ్ఛ భారత్ పథకం కింద 10 యూనిట్ల మరుగుదొడ్లు (వ్యయం రూ.30 లక్షలు) నిర్మాణానికి స్థల పరిశీలన నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, దేవస్థాన కమిటీ సభ్యులు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క శ్రీను మాజీ సర్పంచి యానం వెంకటేశ్వర్లు, మూడవంచు గురవయ్య, మాజీ సర్పంచి ఎల్లయ్య, మాజీ మండల కన్వీనర్ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు రామకృష్ణారెడ్డి, అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి ఏర్వ మనోహర్ రెడ్డి అండ

### రూ.43 వేల విలువైన సిసి కెమెరాలు వితరణ




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 17)

తాము చదువుకున్న పాఠశాల మీద మమకారంతో ఆ విద్యాసంస్థ అభివృద్ధికి తోడ్పాటునందించడం అభినందనీయమని తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం సుధాకర్ బాబు పేర్కొన్నారు. తర్లుపాడు గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 2007-2008 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి, ప్రస్తుతం సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఏర్వ మనోహర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో పాఠశాలకు భద్రత నిమిత్తం సిసి కెమెరాలను వితరణగా అందజేశారు. వివరాల్లోకి వెళితే పాఠశాల ప్రాంగణంలో భద్రతను పర్యవేక్షించేందుకు, క్రమశిక్షణను మెరుగుపరిచేందుకు సుమారు రూ.43 వేల విలువైన సిసి కెమెరాల సెట్‌ను మనోహర్‌రెడ్డి కొనుగోలు చేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పరికరాలను ఆయన ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ దేశ సేవలో ఉంటూనే, తాను చదువుకున్న మూలాలను మర్చిపోకుండా పాఠశాల బాగు కోసం ఆలోచించిన మనోహర్‌రెడ్డిని కొనియాడారు. సిసి కెమెరాల ఏర్పాటు వల్ల పాఠశాల ఆస్తుల రక్షణతో పాటు విద్యార్థుల కదలికలను గమనించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏర్వ మహీధర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపీ శాప్ చైర్మన్‌ను కలిసిన ఏకలవ్య యూత్ అధ్యక్షులు పాలకీర్తి శ్రీకాంత్


### చీమకుర్తి హై స్కూల్ గ్రౌండ్‌కు నిధులు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేత



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 17)

ఒంగోలులోని మినీ స్టేడియం డెవలప్మెంట్ పనుల పరిశీలనలో వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ చైర్మన్ అమ్మినేని రవి నాయుడు, డైరెక్టర్ సుద్దా బత్తుల సంతోష్ కుమార్లను చీమకుర్తి ఏకలవ్య యూత్ అధ్యక్షుడు పాలకీర్తి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. చీమకుర్తిలోని ఎస్టి కాలనీ, హైస్కూల్ డెవలప్మెంట్‌కి నిధుల్ని ఏర్పాటు చేయాలని సాప్ డైరెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసి సాళువ, పుష్ప గుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేరం తిరుమల, కట్టా శివకృష్ణ, దేవరకొండ హనుమంతు, దేవరకొండ కళ్యాణ్, పేరం చందు, పేరం భాను తేజ, తదితరులు పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com